www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 102 బుధవారం, ఆగస్టు 26, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## త్వరత్వరగా మూసీ భూసేకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగష్టు25 :** మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల

మిగతా2లో...

## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

● సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక ● పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి ● శాససమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన




**హైదరాబాద్,ఆగష్టు25 :** శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి

మిగతా2లో...



## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్,ఆగష్టు25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2లో

## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



2లో

## సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

● వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి ● ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి ● నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు ● కలెక్టర్లకకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం



2లో

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



**హైదరాబాద్,ఆగష్టు25 :** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో

మిగతా2లో...

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి

మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,ఆగష్టు25 :** అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు.

మిగతా2లో...



## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- పొంగులేటిని వెంటనే బర్తర్ఫ్ చేయాలి
- అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం
- బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్,ఆగష్టు25 :** మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో

మిగతా2లో...

## వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి



**హైదరాబాద్ ఆగష్టు25 :** మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందు పరిచి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టం చేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల

మిగతా2లో...

# శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాధించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి.

మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హాజాచరయ్యారు. వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మి, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి బిసి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణెళిష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.లు హాజరయ్యారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మి, వాణీ దేవి. శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ ఛైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపిన ఛైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు సమావేశాన్ని ప్రారంభించారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.

రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమీషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎలోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమిషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

**హైదరాబాద్,ఆగష్టు25:** సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనిఅధికారులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు.

పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు.

ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు.

ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు.

కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

**న్యూఢిల్లీ,ఆగష్టు25 :** తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365బీబీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ.840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, హాజరయ్యారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి



**హైదరాబాద్,ఆగష్టు25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ-ఘా హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే మోదీ సర్కార్ లక్ష్యమా?

- సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై మదన్ మోహన్ ఆగ్రహం



**బాలానగర్ ఆగస్టు 26 ( పీపుల్స్ న్యూస్)**
రాష్ట్రంలో తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, పరిశ్రమల విస్తరణ కోసమేనని ఆయన స్పష్టం చేశారు. "తెలంగాణకు పెట్టుబడులు వస్తే బీజేపీకి వచ్చిన నష్టం ఏమిటి? యువతకు ఉద్యోగాలు వస్తే మీకు వచ్చిన కష్టం ఏమిటి?" అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అమెరికాలో దేశ వ్యతిరేకులతో సమావేశమవుతారనే ఆరోపణలు హాస్యాస్పదమని మదన్ మోహన్ అన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్తో సమావేశం కావాలనుకోవడం ఎలా దేశద్రోహం అవుతుందని ప్రశ్నించారు. న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీతో ప్రతిపాదిత సమావేశం కూడా పెట్టుబడులు, అంతర్జాతీ య సహకారం, నగరాభివృద్ధి అంశాలపైనేనని తెలిపారు. "బీజేపీ నేతలు చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రతినిధులతో సమావేశమై నప్పుడు అది దేశ వ్యతిరేక చర్య కాదు. మరి ముఖ్యమంత్రి ఇతర దేశాల ప్రతినిధులతో సమావేశమైతే మాత్రం దేశద్రోహమా? మోదీకి ఒక నీతి.. ఇతరులకు మరో నీతా?" అని మదన్ మోహన్ నిలదీశారు. ముఖ్య మంత్రి పర్యటనలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక వర్గాలతో సమావేశాలు, అవగాహన ఒప్పందాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. పర్యటన రద్దయినప్పటికీ 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం అమెరికా వెళ్లి పెట్టుబడులు, విద్యా రంగ సహకారానికి సంబంధించిన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, మెట్రో రెండో దశకు తగిన సహాయం అందించ కపోవడం, మూసీ ప్రక్షాళనకు ఆర్థిక సహాయం చేయకపోవడం వంటి అంశాలను మదన్ మోహన్ ప్రస్తావించారు. హైదరాబాద్ను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దడం, ఫ్యూచర్ సిటీతో పాటు ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, విద్యా రంగాల్లో భారీ పెట్టుబడులు సాధించడం రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని అన్నారు. "రాజకీయాలు ఎన్నికల సమయంలో చేసుకోవచ్చు. కానీ రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, పెట్టుబడులు, ఉద్యోగాల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రతి ప్రయత్నాన్ని ప్రజల ముందు ఎండగడతామని మదన్ మోహన్ స్పష్టం చేశారు.

# ప్రకాశ్‌నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు బిజిలి కిషోర్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు



**బాలానగర్ ఆగస్టు 26 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ప్రకాశ్‌నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు బిజిలి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారో గ్యాలు, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల కార్యక్రమానికి ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజిలి కిషోర్ కుమార్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కిషోర్ కుమార్‌ను అభినందిస్తూ, ప్రజా సేవలో మరింత చురుకుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేష్, కొండ కిరణ్, కృష్ణ, శ్యామ్, గన్ని, కిషోర్ గౌడ్, రాజు గౌడ్, నర్సింగ్ రావు, నాగరాజ్ తదితరులు పాల్గొని బిజిలి కిషోర్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# గడ్డిచేను సర్కిల్‌లో మ్యాన్‌హోల్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతింటున్న సిమెంట్ మూతలకు స్వస్తి -- ఇనుప క్యాచ్‌పిట్ ఏర్పాటు



**బాలానగర్ ఆగస్టు 26 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ గడ్డిచేను సర్కిల్ వద్ద మ్యాన్‌హోల్ మూతలు తరచూ దెబ్బతింటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ ప్రాంతంలో భారీ వాహనాలు అధికంగా రాకపోకలు సాగించడంతో మలుపు వద్ద ఏర్పాటు చేసిన సిమెంట్ మ్యాన్‌హోల్ మూతలు పదేపదే ధ్వంసమవుతూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గమనించిన బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన అధికారులు సిమెంట్ మూతలకు బదులుగా నూతనంగా ఇనుప క్యాచ్‌పిట్ ఏర్పాటు చేశారు. దీంతో భారీ వాహనాల రాకపోకల సమయం లో మ్యాన్‌హోల్ మూతలు దెబ్బతినే అవకాశం తగ్గడంతో పాటు, వాహనదారులు మరియు పాదచారులకు భద్రత కలగనుంది. తరచూ తలెత్తుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

# నల్లగుంట లో కాంగ్రెస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నిక....



**వెంకటాపూర్ (రామప్ప ), ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని నల్లగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామకమిటి ని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామకమిటి నూతన అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నికయ్యారు. కాగా, ఉపాధ్యక్షుడిగా నారామల్ల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఇనుముల రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటి నూతన అధ్యక్షుడు సాద రమేష్ మాట్లాడారు నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీను, మండల నాయకులు, గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ మోరే లింగస్వామి, గ్రామ పెద్దలు మందల ప్రభు రెడ్డి, మునిగంటి తిరుపతి రెడ్డి, కాంతాల నరసింహ రెడ్డి, పిన్రెడ్డి రాజి రెడ్డి, మెరుగు మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ఫారెస్ట్ ఆఫీసా.. అడవినా?

- 20 ఏళ్లుగా అధికారుల జాడేది?
- పాములు, పందులు స్వైరవిహారం..
- ప్రభుత్వ భూమికి రక్షణ ఎక్కడ?




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 26( పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా, వెంకటాపూర్: మండల కేంద్రంలోని గొల్లవాడ, ఎస్సీ వాడ సమీపంలో ఉన్న ఫారెస్ట్ కార్యాలయం ఏళ్ల తరబడి అధికారుల పర్యవేక్షణకు నోచుకోక శిథిలావస్థకు చేరుకోవడంపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు అటవీ అధికారులు విధులు నిర్వహించిన ఈ కార్యాలయం ప్రస్తుతం నిర్వహణ లేక అడవిని తలపించే స్థితికి చేరుకుంది.

**గోడలపై చెట్లు.. ఆవరణలో పందులు, కుక్కలు!**
కార్యాలయ భవనం గోడలపై పెద్ద పెద్ద చెట్లు మొలవడంతో పాటు ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలు, దట్టమైన పొదలతో నిండిపోయింది. కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తుండటంతో పరిసర ప్రాంతం భయానకంగా మారింది. కార్యాలయ పరిస్థితిని చూసిన ప్రజలు "ఇది ఫారెస్ట్ ఆఫీసా.. లేక అడవినా?" అంటూ ప్రశ్నిస్తున్నారు.

**"పాములు ఇళ్లలోకి వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు?"**
దట్టమైన పొదలు, చెట్ల కారణంగా పాములు, ఇతర విషపూరిత జీవులు సంచరించే అవకాశం ఉందని చుట్టుపక్కల నివసించే ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం పరిశుభ్రత లేకుండా ఉండటంతో రాత్రివేళల్లో మరింత ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు.

**20 ఏళ్లుగా అధికారుల జాడేదీ?**
స్థానికుల ఆరోపణల ప్రకారం దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ కార్యాలయం వైపు సంబంధిత అధికారులు పెద్దగా దృష్టి సారించిన దాఖలాలు లేవు. గతంలో ఇదే కార్యాలయంలో అటవీ అధికారులు విధులు నిర్వహించేవారని, ప్రస్తుతం కార్యాలయం నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరుకుందని వారు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ భూమికి రక్షణ ఎక్కడ?**
ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలం కావడంతో సరైన పర్య వేక్షణ లేకపోతే భవిష్యత్తులో ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ భూమి హద్దులను గుర్తించి పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి!**
వెంకటాపూర్ మండల కేంద్రంలోనే ప్రభుత్వానికి చెందిన ఫారెస్ట్ కార్యాలయం ఈ స్థాయిలో నిర్లక్ష్యానికి గురికావడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అటవీ, రెవెన్యూ అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి, చెట్లు--పొదలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజలకు ప్రమాదం జరిగే వరకు అధికారులు ఎందుకు వేచి చూడాలి? ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది? ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటాపూర్ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందిస్తుందా? అధికారుల నిర్లక్ష్యం వీడుతుందా? లేక ఫారెస్ట్ కార్యాలయం ఇలాగే అడవిలో కలిసిపోతుందా? అనేది వేచి చూడాల్సిందే.

# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని కేటాయించాలి



**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా కేంద్రంలో పాత్రికేయులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ కోసం భవనాన్ని కేటాయించాలని స్థానిక పాత్రికేయులు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లో మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడం తో అధికారులు, ప్రజా ప్రతినిధులు విలేకరుల సమావేశాలను నిర్వహించాలంటే చెట్లను ఆశ్రయించాల్సి వస్తున్నదని వివరించారు. గట్టమ్మ వద్ద నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభమైన అనంతరం అన్ని జిల్లా శాఖల కార్యాలయాలు నూతన భవనంలోకి మార్చడం తో గతంలో పౌర సంబంధాల శాఖ కు కేటాయించిన భవనాన్ని ప్రెస్ క్లబ్ కు ఇవ్వాలని వినతి పత్రంలో పాత్రికేయులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుర్రం శ్రీధర్, ఎండి షఫీ, జినుకల ప్రభాకర్, జాలిగం శ్రీను, ఎనగందుల కొమురయ్య, చల్లగురుగుల రాజు, ఆవుల వెంకన్న, కంచర్ల రాజు, పొన్నాల స్వామి, చల్లూరి మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా, వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

# సారంపల్లి మల్లారెడ్డి మరణం సీపీఎం, రైతు ఉద్యమాలకు తీరని లోటు

**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
సీపీఎం సీనియర్ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మృతి సీపీఎం పార్టీకి, దేశవ్యాప్త రైతు ఉద్యమాలకు తీరని లోటని పలువురు సీపీఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో సోమవారం (ఆగస్టు 24) తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. సారంపల్లి మల్లారెడ్డి మృతికి సంతాపంగా సీపీఎం ఎన్టీపీసీ, రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, మల్లారెడ్డి చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేసుకున్నారు. రైతు సంఘం నాయకుడిగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా వివిధ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన నిరంతరం పోరాటాలు




సాగించారన్నారు. రైతాంగ సమస్యలు, నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై మల్లారెడ్డి సుమారు 20 పుస్తకాలు రచించి లోతైన విశ్లేషణను అందించారని కొనియాడారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఒక గొప్ప నాయకుడిని కోల్పోవడం పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం. రామాచారి, ఎన్. బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, డి. రాఘవరెడ్డి, గుండు కనకయ్య, పి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం



**కూకట్‌పల్లి: ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయంతో అల్లాపూర్ డివిజన్‌కు చెందిన బతాళ నాగరాజు (తండ్రి: బి. సుబ్బయ్య)కు రూ.2 లక్షల చెక్కును అందజేశారు.
మంగళవారం నాడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేతుల మీదుగా రూ.2,00,000 విలువైన చెక్కును లబ్ధిదారుడికి అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ సంస్థలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**





**మేడ్చల్--మల్కాజిగిరి: ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ పేర్కొన్నారు.దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ సంస్థ ప్రాంగణంలో పరిశ్రమల శాఖ, కర్మాగారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్య నివారణకు ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను, పరిశ్రమల యాజమాన్యాలను కోరారు.పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక బాధ్యతగా వనమహోత్సవం, ఇతర పచ్చదనం కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్, జనరల్ మేనేజర్ డి. వినయ్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మనోహర్ రెడ్డి, దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ సంస్థ ప్రతినిధులు రమేష్, గోపినాథ్, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులపై దాడి నిందితుడి అరెస్ట్, రిమాండ్

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**



రోడ్డు ప్రమాదం నెపంతో విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడటమే కాకుండా, విధులకు భంగం కలిగించి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన నిందితుడిని గోషామహల్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గోషామహల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం........ ఈ నెల 24 న సాయంత్రం సుమారు 18:05 గంటల సమయంలో ఎంజే బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ ఎస్సై ఎం. రాఘవేంద్ర ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఆ సమయంలో ఒక చిన్న రోడ్డు ప్రమాదం జరగడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు గొడవపడటం ఆయన గమనించారు. ఎస్సై రాఘవేంద్ర జోక్యం చేసుకుని పరిస్థితిని సర్దుబాటు చేయడానికి ప్రయత్నించగా, నిందితుడైన మహమ్మద్ అహ్మద్ మిస్రి (24) ఆయనపై దాడికి దిగాడు. అంతేకాకుండా అడ్డుకోబోయిన హోమ్‌గార్డ్ రాఘవేంద్ర రెడ్డిపై కూడా దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో పాటు ఆయన యూనిఫాంను చింపేశాడు. నిందితుడు రోడ్డుపై తీవ్ర అల్లరి సృష్టించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించాడు.బాధితుల ఫిర్యాదు మేరకు గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతుండగా, నిందితుడు తన నివాసంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో గోషామహల్ పోలీసులు తక్షణమే స్పందించి ఈ నెల 24న రాత్రి 22:30 గంటల సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించడంతో 25న తెల్లవారుజామున 00:20 గంటలకు అధికారికంగా అరెస్ట్ చేసి ఁ౨× ఎసీజేఎం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఏథర్ రిజ్టా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి.

- ●రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.
- ●వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25 (పీపుల్స్ న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు**
జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు, నీట్--పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
ములుగు కలెక్టరేట్ (ఐడిఓసి) నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ,**
రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర




అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.
పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు.
ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.
స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనిలి సీఎస్ తెలిపారు.
ములుగు జిల్లాలో చేపట్టిన వినూత్నమైన, ప్రజలను ఆకర్షించే కార్యక్రమాలను ఇతర జిల్లాల్లోనూ చేపట్టి, ఆయా జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాలకు విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు.ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.
రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ పర్యాటక కేంద్రాల విశిష్టతను విస్తృతంగా ప్రజలకు చేరువ చేసేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల ద్వారా షార్ట్ ఫిలిం, ప్రచార వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా రూపొందించిన వీడియోలను సంబంధిత ఇన్‌ఫ్లూయెన్సర్ల సోషల్ మీడియా ఖాతాలతో పాటు జిల్లా అధికారిక పోర్టల్‌లోనూ అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. వీటిలో కొన్ని వీడియోలకు ఒక మిలియన్‌కు పైగా వ్యూస్ రావడం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు విశేష ప్రచారం లభించిందని పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఈఓ సిద్ధార్థ రెడ్డి, డిఐఓ వీరేశీదర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటకుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

- ●ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి.
- ●వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.








**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25( పీపుల్స్ న్యూస్)**
పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని, వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి మంత్రి దనసరి అనసూయ సీతక్క , ఉపాధి హామీ పనులు, పంటకుంటల నిర్మాణం, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, నూతన చేయూత పింఛన్ల మంజూరు, వన మహోత్సవం తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.32 కోట్ల మొక్కలు నాటి 86 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించాలని సూచించారు. మొక్కలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రహదారుల వెంట చేపట్టిన మొక్కల పెంపకంలో రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు.వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, నూరు శాతం మనుగడ సాధించాలని స్పష్టం చేశారు.ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే పని అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో తగినన్ని పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించడంతోపాటు ఎన్ఎంఎంఎస్ విధానంలో కూలీల హాజరు నమోదును ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు.మంజూరైన పంటకుంటల పనులను వెంటనే ప్రారంభించి, ఉపాధి కల్పనతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశిస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు, పంటకుంటలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, జీవనోపాధికి ఉపయోగపడే ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరిగేలా ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డిప్యూటీ సీఈఓ, ఏపీడీ, డీపీఎం, ప్లాంటేషన్ మేనేజర్, డీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు 'భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్' అండ

- ● వివాహానికి గృహోపకరణాలు అందజేసిన ట్రస్ట్ ప్రతినిధులు
- ● ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 'రామగుండం ఐక్య వేదిక'



**రామగుండం ఎన్టీపీసీ, ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
తండ్రిలేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి 'శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్' స్వచ్ఛంద సంస్థ ఆర్థికంగా ఊతమిచ్చి తన ఉదారతను చాటుకుంది. రామగుండం విలేజ్‌కు చెందిన కల్లెడ దివ్య తండ్రి లేకపోవడంతో, ఆమె తల్లి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల వల్ల దివ్య పెళ్లి జరిపించడం భారంగా మారడంతో ఆ కుటుంబం పలు స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించింది.బుధవారం (ఆగస్టు 26) దివ్య వివాహం జరగనున్న నేపథ్యంలో, 'రామగుండం ఐక్య వేదిక' ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సంస్థలు పెళ్లి ఏర్పాట్లకు ముందుకొచ్చాయి. ఇందులో భాగంగా శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ తరఫున నూతన దంపతులకు కావలసిన నిత్యోపయోగ గృహ సామగ్రిని మంగళవారం అందజేశారు.
ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్, గొలివాడ చంద్రకళ మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమవంతు సాయం అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. సమాజంలో ఉన్న దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బుద్దే సతీష్, జూల విజయ్, భూక్యా రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.
- భూసేకరణ, ఆర్అండ్ఆర్ కోసం ప్రభుత్వం భారీగా నిధులు.
- ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి.










**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25 (పీపుల్స్ న్యూస్)** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం --పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ములుగు కలెక్టరేట్ (ఐడి ఓ సి) నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజె క్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసం ిమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశిం చారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్క రించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేక రణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వేముల వీరేశం

### - చిట్యాల లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చిట్యాల,ఆగస్టు 26** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎమ్మార్వో విజయకుమార్, ఎంపీడీవో జెల్ల పాండు,మున్సిపల్ కమిషనర్ గురులింగం, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా-రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి-సైదులు, స్థానిక కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొన్నె గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమం... సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్...



**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 25 (:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో... కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించిన వనమోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్... ఈ సందర్భంగా గ్రామంలో మంగళవారం మొక్కలు నాటుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణాన్ని ఆరోగ్యకరమైన జీవనాన్ని భావితరాలకు అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా కొన్నె గ్రామంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యరాజు, పిఏ భానుచందర్, ఏపీవో కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా.. అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు.

- మాదాసు సుమన్ ను ఆదర్శం గా తీసుకోవాలి....
- తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు
- మహమ్మద్ సర్వర్ అహ్మద్.











**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలోని నర్సింగాపూర్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ మాదాసు సుమన్ సేవలు అందిస్తున్నారు.విద్యార్థులకు పాఠాలు చెప్పడం మాత్రమే ఉపాధ్యాయుడి బాధ్యత కాదని, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే నిజమైన ఉపాధ్యాయ ధర్మమని నమ్ముతూ అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మాదాసు సుమన్ అన్నారు.2012 డిసెంబర్ 29న ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన మాదాసు సుమన్ తన ఉద్యోగ ప్రస్థానాన్ని వెంకటాపూర్ మండలంలోని ఎంపీపీఎస్ రామనాయక్‌తండా పాఠశాల నుంచి ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతో పనిచేస్తూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానవీయ విలువలను పెంపొందిఁచడంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.తన ఉపాధ్యాయ ప్రస్థానంలో ఎంపీపీఎస్ ముల్లకట్ట, ఎటూరునాగారం ప్రాంతాల్లో కూడా విధులు నిర్వహించిన భిన్నమైన విద్యా, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులతో పనిచేస్తూ ఎన్నో అనుభవాలను సంపాదించారన్నారు .ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయి భిన్నంగా ఉంటుందని గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందన్నారు.నర్సింగాపూర్ పాఠశాలే మరో అధ్యాయంజూలై 2018లో వెంకటాపూర్ (రామప్ప )మండలలోని ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ పాఠశాలలో బదిలీపై చేరిన సుమన్. అప్పటి నుంచి విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు.తరగతి గదిలో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపించడం, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇస్తున్నన్నారు.విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని విషయాలను కంఠస్థం చేయడం కాకుండా, వాటిని అర్థం చేసుకుని జీవితంలో అన్వయించుకునేలా చేయడమే తన బోధనా విధానమని సుమన్ భావిస్తారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. విద్యార్థుల విజయమే నిజమైన గుర్తింపుఉపాధ్యాయుడిగా తనకు లభించే గొప్ప గుర్తింపు అవార్డులు, ప్రశంసలు కాదని.. తన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమేనని సుమన్ భావిస్తారు. ఒకప్పుడు తన తరగతి గదిలో కూర్చున్న విద్యార్థి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మారితే అదే తనకు గొప్ప సంతృప్తి అని చెబుతారు.
పాఠశాల విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సహకార భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కూడా ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు, పాఠశాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేం దుకు కృషి చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచే దిశగా..ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప వేదికలని సుమన్ విశ్వసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు."విద్యార్థిలో మార్పు తీసుకురావడం కంటే గొప్ప ఉపాధ్యాయ విజయం మరొకటి లేదు" అనే ఆలో చనతో తన విధులను కొనసాగిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను ఓపికగా విని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా ఒక మార్గదర్శిగా కూడా నిలుస్తున్నారన్నారు.సేవే సంతృప్తి.. విద్యార్థులే ప్రేరణ..దాదాపు దశాబ్దానికి పైగా సాగుతున్న ఉపాధ్యాయ ప్రస్థానంలో అనేక పాఠశాలల్లో విధులు నిర్వహించిన మాదాసు సుమన్‌కు ప్రతి పాఠశాల ఒక కొత్త అనుభవాన్ని, ప్రతి విద్యార్థి ఒక కొత్త బాధ్యతను అందించిందన్నారు.విద్యార్థుల ముఖాల్లో కనిపించే ఆనందం, వారు సాధించే చిన్నచిన్న విజయాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని ఆయన చెబుతున్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుతూ, పాఠశాల అభివృ ద్ధికి మరింత కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఒక ఉపాధ్యాయుడి చేతిలో పాఠ్యపుస్తకం మాత్రమే కాదు.. ఒక తరం భవిష్యత్తు ఉంటుంది. ఆ బాధ్యతను గుర్తించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా మాదాసు సుమన్ తన ఉపాధ్యాయలో కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్ కోరారు.

# మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి

**వలిగొండ ఆగస్టు 25**



మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రవి అన్నారు. మంగళవారం మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ.శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐ హిందూ, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు శాంతి కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు.పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకుండా, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. అలాగే ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.
అనంతరం హాజరైన హిందూ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## దీపాయంపల్లిలో ఘనంగా వన మహోత్సవం.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ :సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్.





**దౌల్తాబాద్ ఆగస్టు 25**
దౌల్తాబాద్ మండలంలోని దీపాయంపల్లి గ్రామంలో సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దీపాయంపల్లి ఫారెస్ట్‌లో హరితవనాల ఏర్పాటుకు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ దుర్గేశ్ సూచించారు.
అనంతరం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్కూరి శ్రీశైలం, జీపీఓ మైసయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రవణ్,రేషన్ డీలర్ పిట్ల హేమలత,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు సంరక్షణ ముఖ్యం. బీర్ల ఐలయ్య.



**తుర్కపల్లి , ఆగస్టు 25**
ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి ఆరోగ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచ్లు దొనికని రేణుక వెంకటేష్ యాదవ్, బొత్త రాములు, భూక్య రాజారాం నాయక్, జేరిపోతుల కరుణాకర్, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, గుగులోతు ధూప్ సింగ్ నాయక్, సోన్నాయిల రఘు, ఆత్మ డైరెక్టర్ సముద్రాల వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగ నారం రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ ,ఈసి యశోద, టీఏలు జైపాల్ ,చందు ,ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు

## జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వేముల మల్లేష్...!

**- డిసిసి అధ్యక్షులు లాకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్...!!**



**జనగామ, ఆగస్టు 25**
జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి ప్రతినిధులను ఎంపిక చేసి... జిల్లా ఎస్సీ సెల్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేముల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, నూతన కమిటీని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలలో ముఖ్యమైన ఎస్సీ సెల్‌ను జిల్లాలోని ప్రతి గ్రామంలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.డు నియోజకవర్గాల్లో ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి విస్తరించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేముల మల్లేష్ మాట్లాడుతూ... డీసీసీ అధ్యక్షురాలి సూచనల మేరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎస్సీ సెల్ కమిటీలను బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఏటూర్ నాగారం లోని మీసేవ ఆధార్ సెంటర్ల తనిఖీలు

- అక్రమ దందాలకు పాల్పడితే సహించబోము తహశీల్దార్ జగదీశ్వర్
- ఆధార్ సెంటర్లో అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్
- అధిక రుసుము వసూలు చేస్తే , సంబంధిత కేంద్రంపై సస్పెన్షన్‌తో పాటు జరిమానా (ఫైన్) కూడా విధించబడుతుంది.
- రేట్ చార్ట్ ప్రకారమే రుసుము తీసుకోవాలి, దరఖాస్తు దారుణతో దురుసుగా ప్రవర్తించకూడదు











**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25( పీపుల్స్ న్యూస్)**
ఎటునాగారం మండలంలోని ఆధార్ మీసేవ సెంటర్లను ఏటూరు నాగారం తహసిల్దార్ జగదీశ్వర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ లతో కలిసి తనిఖీ చేశారు. ఇటీవల పలు పత్రికలలో న్యూస్ చానెల్స్ లో ప్రచురితమైన మీ సేవలో అధిక వసూళ్లు వార్త పైన ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ మీసేవ సెంటర్లలో తనిఖీలు చేసి దరఖాస్తు దారుల నుండి అధిక రుసుము వసూలు చేయద్దు అని తీవ్రంగా ఆధార్ నిర్వాహకులను మీసేవ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు.మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఈ ఎస్ డి గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. మీసేవ ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, యూ డి ఐ డి (సదరం), బర్త్ డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు.
నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మీసేవ ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ**



**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు (పీపుల్స్ న్యూస్)**
సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా స్పష్టమైన హామీ ఇచ్చారు.మంగళవారం రామగుండంలోని ఎన్టీపీసీలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్ నాయకత్వంలో సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన రైస్ మిల్ కార్మిక నాయకులు బాబర్ సలీం పాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల్లో తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అదనపు పని గంటలు.. అరకొర వేతనాలు!రైస్ మిల్లుల్లో ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ యాజమాన్యాలు శ్రమకు తగిన వేతనాలు చెల్లించడం లేదని కార్మిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక సమయం పని చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకపోవడం, పని ప్రదేశాల్లో రక్షణ లేకపోవడం, కనీస వసతులు మృగ్యమవ్వడం , చట్టబద్ధమైన కార్మిక హక్కులు అమలు కాకపోవడం వంటి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్యపోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ అండకార్మికుల ఆవేదనపై బాబర్ సలీం పాషా మరియు ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ సానుకూలంగా స్పందించారు. రైస్ మిల్ కార్మికుల న్యాయమైన హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ఐఎన్టీయూసీ నిరంతరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యాజమాన్యాలు, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇవ్వడంతో కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రైస్ మిల్ కార్మిక నాయకులు పురం హరికిషన్ రావు, వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి శ్రీనివాస్, పోషవేణి బాలకిషన్, రెడ్డి ఐలయ్య, చొప్పరి వెంకటేష్, కంకణాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అనీమియా ముక్త్ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి








**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా : ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
అనీమియా ముక్త్ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు. తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం అనీమియా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ప్రకాష్ వర్క్‌షాప్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రక్తహీనత నివారణకు సమగ్రమైన, ఖచ్చితమైన కార్యాచరణ అవసరమని తెలిపారు. భారత వైద్య పరిశోధనా మండలి--జాతీయ పోషకాహార సంస్థ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా చేపడుతున్న ప్రకాష్ ప్రాజెక్ట్ ద్వారా అనీమియా ముక్త్ భారత్ సాధనలో కీలక ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను వినియోగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పటిష్టమైన చర్యలు చేపట్టి సమాజాన్ని రక్తహీనత రహితంగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.వర్క్‌షాప్‌లో వివిధ రంగాల ప్రతినిధులు, వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని రక్తహీనత నియంత్రణకు అవసరమైన వ్యూహాలపై చర్చించారు.

# సికింద్రాబాద్ జోన్‌లో నకిలీ వైద్యుల ఆటకట్టు.. ఆరుగురు అరెస్ట్










**హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
సరైన వైద్య అర్హతలు లేకుండానే డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆరుగురు నకిలీ వైద్యులను హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ సికింద్రాబాద్ జోన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నకిలీ వైద్య ధ్రువపత్రాలు, ఇంజెక్షన్లు, మందులు, వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు కమిషనర్ టాస్క్‌ఫోర్స్ సికింద్రాబాద్ జోన్ బృందం రాంగోపాల్‌పేట్, చిలకలగూడ, ఓయూ సిటీ, దొమల్‌గూడ పోలీసులతో కలిసి పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. సరైన వైద్య అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుంది.

**అరెస్టయిన నిందితులు**

**1. నీలగిరి ప్రసాద్ (40)**
చిలకలగూడలోని ఫ్యామిలీ క్లినిక్‌లో నకిలీ వైద్య ధ్రువపత్రాలతో జనరల్, చిన్నారుల వైద్యుడిగా చలామణి అవుతున్నట్లు పోలీసులు తెలిపారు. రోగులకు సెలైన్లు, ఇంజెక్షన్లు, గడువు ముగిసిన మందులు ఇస్తున్నట్లు గుర్తించారు. నకిలీ ఎంబీబీఎస్, బీహెచ్‌ఎంఎస్ ధ్రువపత్రాలు, వైద్య పరికరాలు, మందులు స్వాధీనం చేసుకున్నారు.

**2. అదన్ సంధాని (23)**
రాణిగంజ్ నల్లగుట్టలోని సంధాని క్లినిక్‌లో చర్మవ్యాధుల నిపుణుడిగా చలామణి అవుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు చదివిన అతను ఇంట్లోనే తయారు చేసిన పదార్థాలను చర్మవ్యాధులకు మందులుగా అందిస్తున్నట్లు గుర్తించారు. తయారు చేసిన జెల్ ప్యాకెట్లు, పొడులు, ఇంజెక్షన్లు, మందులు స్వాధీనం చేసుకున్నారు.

**3. ఎం. శ్రీనివాస్ (51)**
లోయర్ ట్యాంక్‌బండ్‌లోని సాయిరామ్ క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. గతంలో కాంపౌండర్‌గా పనిచేసిన అతను ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే సుమారు 26 ఏళ్లుగా వైద్యం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంజెక్షన్లు, సెలైన్లు, ఇతర వైద్య పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

**4. పెద్దపాట్ల సదానంద్ (52)**
చిలకలగూడలోని సాయిరామ్ క్లినిక్‌లో డాక్టర్‌గా చలామణి అవుతూ అనధికారికంగా వైద్యం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంజెక్షన్లు, సెలైన్లు, సిరప్‌లు, ఆయింట్‌మెంట్లు, ఇతర వైద్య సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

**5. చింతలూరి రమేష్ (45)**
మణికేశ్వర్‌నగర్‌లోని సరోజిని పాలి క్లినిక్‌ను నిర్వహిస్తూ జనరల్, కుటుంబ వైద్యుడిగా చలామణి అవుతున్నట్లు పోలీసులు తెలిపారు. స్టెతస్కోప్, రక్తపోటు కొలిచే పరికరం, ఇంజెక్షన్లు, రబ్బర్ ముద్రలు, మందులు స్వాధీనం చేసుకున్నారు.

**6. శివరాత్రి లింగయ్య (57)**
మణికేశ్వర్‌నగర్‌లోని సూర్య క్లినిక్ పేరుతో సుమారు 15 ఏళ్లుగా అనధికారికంగా వైద్యం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్టెతస్కోప్, రక్తపోటు కొలిచే పరికరం, ఇంజెక్షన్లు, మందులు స్వాధీనం చేసుకున్నారు.

**భారీగా వైద్య సామగ్రి స్వాధీనం**
ఆరుగురు నిందితుల నుంచి నకిలీ ఎంబీబీఎస్, బీహెచ్‌ఎంఎస్ ధ్రువపత్రాలు, 5 స్టెతస్కోప్‌లు, 5 రక్తపోటు కొలిచే పరికరాలు, 277 ఇంజెక్షన్లు, 933 మాత్రలు, 12 సెలైన్ సీసాలు, 70 సిరంజిలు, 16 ఆయింట్‌మెంట్లు, 57 సిరప్‌లు, 5 రబ్బర్ ముద్రలు, 9 వైద్య చీటీ పుస్తకాలు, 4 థర్మామీటర్లు, 5 పల్స్ ఆక్సీమీటర్లు స్వాధీనం చేసుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
అర్హత లేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. సరైన వైద్య అర్హతలు, గుర్తింపు పత్రాలు లేకుండా వైద్యం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే సమీప పోలీస్‌స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ దాడుల్లో సికింద్రాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జె. రాజశేఖర్, రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్, దొమల్‌గూడ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అమ్జద్ అలీ, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ వి. రామకృష్ణ, ఓయూ సిటీ ఇన్‌స్పెక్టర్ వి. దాసు, ఎస్సైలు బి. మహేష్, పి. జ్ఞానదీప్, పి. మణికంఠ రాజు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి..



**చిట్యాల, ఆగస్టు 25**
మండలంలోని వట్టిమర్తి రెవెన్యూ పరిధిలో, ఎంపిఎల్ కంపెనీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద వేపచెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు మంగళవారం గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా గొర్రెలు మేపుతున్న గొర్రెల కాపరులకు ఎం పి ఎల్ కంపెనీ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (వయసు సుమారు 40 నుంచి 45) వేప చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడని పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గోధుమ రంగు ఫుల్‌హ్యాండ్ షర్ట్, సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, అతడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా ఇతర ఆధారాలు లభించలేదన్నారు. మృతుడి ఆచూకీ లేదా వివరాలు తెలిసిన వారు చిట్యాల పోలీస్‌స్టేషన్‌కు లేదా ఎస్ఐ చిట్యాల 8712670187 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు..

# వృద్ధాప్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి...!

**- జనగామ జిల్లా చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్...!!**



**జనగామ, ఆగస్టు 25**
ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని...జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో.... జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వరి వయోవృత్త ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో మంచాల రవీందర్ మాట్లాడుతూ... "వయోవృద్ధుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు న్యాయ వ్యవస్థ కట్టుబడి ఉంది అని తెలిపారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వయోవృద్ధులు తమ మలిసంధ్యలో సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే హక్కును కలిగి ఉన్నారనీ గుర్తు చేశారు. బిపి, షుగర్ వంటి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలి అని సూచించారు.? "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం-2007" ద్వారా వయోవృద్ధులకు పూర్తిస్థాయి చట్టబద్ధ రక్షణ లభిస్తుందని తెలిపారు. పిల్లలు లేదా వారసులు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఈ చట్టం ద్వారా న్యాయం పొందవచ్చని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాలతో బాధపడుతున్న వయోవృద్ధులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, ఉచిత న్యాయవాది సేవలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ?న్యాయ సహాయం కోసం వయోవృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం లేదా చట్టపరమైన సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు ప్రత్యేక సేవలను అందిస్తున్న వారిని వారి సంతక పథకాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ?ఈ కార్యక్రమంలో , చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ , మంచాల రవీందర్, ఆర్. రాజేశ్వరి వృద్ధాశ్రమ నిర్వాహకులు రాజేశ్వరి పి ఎల్ బి రాజశేఖర్, డి ఎల్ ఎస్ సూపర్డెంట్ సీతారామరాజు, శ్రీను, సుమారు 20 మంది వృద్ధులు పాల్గొన్నారు.

# పేద, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు సహకరించాలి










**మేడ్చల్--మల్కాజిగిరి: ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూత అందించి వారి అభ్యున్నతికి బ్యాంకులు సహకరించాలని సూచించారు. బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను సాధించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి రుణాలు అందించి స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించాలన్నారు. సమావేశాలకు హాజరయ్యే బ్యాంకర్లు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలకు బ్యాంకులు మరింత చేయూత అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. రుణాల మంజూరులో ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదని స్పష్టం చేశారు.బ్యాంకుల్లో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి సౌకర్యవంతమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ఎంఎస్ఎంఈ, ర్యాంప్ వంటి పథకాల ద్వారా యువత, మహిళలు, స్వయం ఉపాధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రుణాలపై లబ్ధిదారులకు ఉన్న సందేహాలను బ్యాంకు అధికారులు నేరుగా సంప్రదించి నివృత్తి చేయాలని తెలిపారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సమస్యలను పరిశీలించి త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నామరూపాలు లేకుండా మళ్ళాయి చెరువు....

**- అడ్డుకున్న రైతులు గ్రామస్తులు.....**



**రాజాపేట, ఆగష్టు 25**



రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని మొల్లాయి చెర్వు నామ రూపాలు లేకుండా చేసేందుకు రియల్ వ్యాపారులు చేపడుతున్న పనులను రైతులు, స్థానికులు ఆడ్డుకున్నారు. మంగళవారం వివరాలు చెప్పారు. 223, 224 సర్వే నెంబర్ లలోని 14 ఎకరాల చెరువు దగ్గర పట్టా భూమి రియల్ వ్యాపారులు కొని జేసిబి తో పనులు చేపట్టగా గ్రామస్తులు అడ్డుకున్నారు. చెర్వు శిఖం లోని రెండేకరాలు, కట్ట ను తొలగిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. గ్రామ పంచాయితీ కి పిర్యాదు చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

## భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేద్దాం :

- ఉప సర్పంచ్ అబ్దుల్ ఆబిద్



**రాజాపేట ఆగస్టు 25 ):**
ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక మొక్కను నాటి సంరక్షించి భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేద్దామని రాజాపేట మండలం బొందుగుల గ్రామ సర్పంచి అబ్దుల్ అబిద్ కోరారు. మంగళవారం బొందుగుల గ్రామంలో వనమోహత్సవ కార్యక్రమం భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అబ్దుల్ అబిద్, కార్యదర్శి శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్ మల్లేశం, వార్డ్ సభ్యులు శీను, వెంకటేష్, శ్రీధర్ గ్రామస్తులు సిద్దులు, కిషన్, అశోక్ లు పాల్గొన్నారు.

## నమిలలో విక్రయానికి నకిలీ సర్టిఫికెట్లు

**రాజాపేట ఆగస్టు 25**
రాజాపేట మండలం నమిల గ్రామ పంచాయతీ లో విక్రయానికి లెక్కలు సర్టిఫికెట్లు పుట్టుకొస్తున్నాయి. గతంలో సెక్రటరీగా పని చేసిన నవీన్ ప్రస్తుతం కూడా తప్పుడు సర్టిఫికెట్లను ఇస్తున్నాడు. 22 అక్టోబర్ 2019 సంవత్సరంలో నమిల గ్రామంలో సరోజ అనే వ్యక్తి మృతి చెందినట్లు రిజిస్ట్రేషన్ కూడా అయినట్లు ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. కాగా సదర వ్యక్తి నిజామాబాద్ లో మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో ఇండ్ల స్థలాలు కూడా ఆస్తి మార్పిడి చేసి దర్జాగా డబ్బులు సంపాదించినట్లు సెక్రటరీ నవీన్ పై ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఇండ్ల స్థలాలు లేని వారికి కూడా ఇళ్ల స్థలాలు ఉన్నట్లు పత్రాలు సృష్టించి గ్రామంలో అశాంతికి గొడవలకు సదరు నవీను కారకుడయ్యాడు. ఈ విషయాన్ని ఎంపీడీవో, ఎంపీవో ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి విచారణలు నిర్ణయాలు చర్యలు లేకపోవడం పట్ల మరిన్ని తప్పుడు ధృవీకరణ పత్రాలు మోసాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
Government of Telangana State
మరణధృవ పత్రము
CERTIFICATE OF DEATH
1. పేరు : [illegible]
2. తండ్రి / భర్త : [illegible]
3. ఆడ / మగ : [illegible]
4. మరణించిన తేది : 22/10/2019
5. మరణించిన ప్రదేశము : [illegible]
6. రిజిస్ట్రేషన్ నెంబరు : 17/2020
7. రిజిస్ట్రేషన్ తేది : 09/11/2020
తేది 09/11/2020
Date
Panchayath Secretary
G. P. Nemila, Mdl: Rajapet,
Dt. Yadadri Bhongir.

## అటవీ ప్రాంతంలో మొక్కలు నాటిన అధికారులు



**రాజపేట ఆగస్టు 25** రాజాపేట మండలం నరసాపురం గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు నరసాపురం ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈరోజు నర్సాపురం గ్రామంలో వన మహోత్సవం సందర్భంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మశిరీష నాగరాజు, ఉప సర్పంచ్ నారపాక కరుణాకర్ వార్డు సభ్యులు నీల ప్రతి పూ ఏసీ కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్మ రామచంద్రం, ఫారెస్ట్ ఆఫీసర్స్, గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మణిద్వీప వర్ణన పారాయణ పూజలో పాల్గొన్న రాజాపేట మహిళలు.




**రాజాపేట ఆగస్టు 25**
రాజాపేట మండల కేంద్రానికి చెందిన జై శ్రీమన్నారాయణ, ఆర్యవైశ్య మహిళలు మంగళవారం జరిగిన మణిద్వీప వర్ణన పారాయణ పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. రాయగిరి సోమరాధ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సాంప్రదాయ ఏక దుస్తులు ధరించి పూజలు చేశారు. శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ ది పార్ట్ ఆఫ్ ధర్మో రక్షతి రక్షితః ట్రస్ట్ ఆధ్వర్యంలో సముద్రాల అంజమ్మ నాయకత్వంలో రాజపేట మహిళలు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా తీర్థ ప్రసాద వితరణ సామూహిక భోజనాలు జరిగాయి.

# నాలుగు గంటల్లో కిడ్నాప్ కేసు ఛేదన.. ఇద్దరు చిన్నారులను రక్షించిన గచ్చిబౌలి పోలీసులు









**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
గచ్చిబౌలి పోలీసుల అప్రమత్తతతో ఇద్దరు చిన్నారుల కిడ్నాప్ కేసు నాలుగు గంటల్లోనే ఛేదించబడింది. ముగ్గురు, నాలుగేళ్ల వయస్సులోపు ఉన్న ఇద్దరు చిన్నారులను పోలీసులు సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. కొండాపూర్‌లోని లేబర్ క్యాంప్‌లో నివాసముంటున్న కార్మికుడు దేవిడ్ ముర్ము ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం.. ఆగస్టు 24న సాయంత్రం 4 గంటల సమయంలో దేవిడ్ ముర్ము కుమార్తె ప్రమీల ముర్ము (4), మరో కార్మికుడి కుమార్తె సంగీత హేమరామ్ (3) లేబర్ క్యాంప్‌లో ఆడుకుంటున్నారు. ఈ సమయంలో అదే లేబర్ క్యాంప్‌లో నివాసముంటున్న చాకు సోరెన్ (45) ఇద్దరు చిన్నారులను తీసుకెళ్లి అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే గచ్చిబౌలి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడి వివరాలు, చిన్నారుల సమాచారం ఇతర పోలీస్ స్టేషన్లు, రైల్వే పోలీసులకు చేరవేశారు. కోల్‌కతా వైపు వెళ్లే మార్గాల్లోని రైల్వే స్టేషన్లతో పాటు ఘట్‌కేసర్, జనగాం, కాజీపేట ప్రాంతాల్లో కూడా పోలీసులు అప్రమత్తం చేశారు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో నిందితుడి ఆచూకీని గుర్తించారు. వెంటనే రైల్వే అధికారులు, ఘట్‌కేసర్ పోలీసులను అప్రమత్తం చేసి సమన్వయంతో నిందితుడు చాకు సోరెన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న ఇద్దరు చిన్నారులను సురక్షితంగా రక్షించారు.

**రక్షించిన చిన్నారులు**

1. ప్రమీల ముర్ము (4), దేవిడ్ ముర్ము కుమార్తె
2. సంగీత హేమరామ్ (3), హోపన్ హేమరామ్ కుమార్తె

చిన్నారులను గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించి అవసరమైన ప్రక్రియ అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించారు.

**నిందితుడి నేర చరిత్రపై విచారణ**

నిందితుడు చాకు సోరెన్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందినవాడని, గచ్చిబౌలి చీరెక్ పబ్లిక్ స్కూల్ సమీపంలోని లేబర్ క్యాంప్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో పశ్చిమ బెంగాల్‌లోని కరందిఘి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం, అత్యాచారానికి సంబంధించిన రెండు కేసుల్లో తనపై కేసులు ఉన్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఇస్లాంపూర్ జైలులో ఐదేళ్లు జైలు శిక్ష అనుభవించినట్లు కూడా వెల్లడించినట్లు తెలిపారు.
అవసరమైన వ్యక్తులకు డబ్బుల కోసం వ్యక్తులను కిడ్నాప్ చేసి విక్రయించినట్లు, వారిని యాచక వృత్తిలోకి ఉపయోగించినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాలను పోలీసులు ధ్రువీకరిస్తున్నారు. అతని నేర చరిత్రను పూర్తిగా పరిశీలించడంతో పాటు ఇతర నేరాల్లో అతని ప్రమేయంపై కూడా విచారణ కొనసాగుతోంది.

**లేబర్ క్యాంపుల నిర్వాహకులకు పోలీసుల సూచనలు**

లేబర్ క్యాంపుల్లో నివసించే కార్మికులు, సందర్శకులు, ఇతర వ్యక్తుల వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని పోలీసులు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులను సరైన ధ్రువీకరణ లేకుండా క్యాంపుల్లోకి అనుమతించవద్దని తెలిపారు. ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో పనిచేసే భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి, తెల్లవారుజామున ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో పనిచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. కార్మికులు, తాత్కాలిక సిబ్బంది, క్యాంపుల్లో నివసించే వ్యక్తుల గుర్తింపు, పూర్వ చరిత్రను క్రమం తప్పకుండా ధ్రువీకరించాలని సూచించారు. చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏదైనా చిన్నారి కనిపించకుండా పోయినా లేదా అనుమానాస్పదంగా ఎవరైనా చిన్నారిని తీసుకెళ్లేందుకు ప్రయత్నించినా వెంటనే క్యాంప్ నిర్వాహకులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గచ్చిబౌలి పోలీసుల తక్షణ స్పందన, సాంకేతిక దర్యాప్తు, వివిధ విభాగాల సమన్వయంతో కేవలం నాలుగు గంటల్లోనే ఇద్దరు చిన్నారులను సురక్షితంగా రక్షించడం జరిగింది.

# శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు: నీలం మధు ముదిరాజ్

- కేంద్ర సాయుధ పోలీసు దళాల పరీక్షలో అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపికైన ధారావత్ భాస్కర్‌కు సన్మానం







**పటాన్ చేరు: ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం పోమ్యా నాయక్ తండాకు చెందిన ధారావత్ భాస్కర్ కేంద్ర సాయుధ పోలీసు దళాల పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 58వ ర్యాంక్ సాధించడంతో పాటు ఎస్టీ కేటగిరీలో ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించారు. గతంలో భాస్కర్ కోచింగ్ కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నీలం మధు ముదిరాజ్ ఆర్థిక సహాయం అందించడంతో పాటు శిక్షణ సమయంలో నిరంతరం ప్రోత్సహించారు. ఉన్నత ఉద్యోగానికి ఎంపికైన అనంతరం ధారావత్ భాస్కర్ నీలం మధు ముదిరాజ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తనకు అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ భాస్కర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వంలో అసిస్టెంట్ కమాండెంట్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. నేటి యువతకు భాస్కర్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు . భవిష్యత్తులో భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని నీలం మధు ముదిరాజ్ ఆకాంక్షించారు

# గొడుగుపల్లిలో ఘనంగా వన మహోత్సవం.

**దౌల్తాబాద్, ఆగస్టు 25**
దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ప్రజలు, ప్రజాప్రతిని ధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు జీవవైవిధ్యాన్ని కాపాడటంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు



ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. మొక్కల పెంప కంతో గ్రామాల్లో పచ్చదనం పెరగడంతో పాటు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పర్యావ రణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, అంగన్‌వాడీ టీచర్ నాగరాణి, వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి, నర్సింలు, మంత్రి కర్ణాకర్, సట్ట లింగం, దుర్గని మధుసూదన్, ఎఫ్‌ఏ శ్రీనివాసపాల్గొన్నారు.

# లక్షలాది జీవితాల్లో జ్ఞానదీపం వెలిగించిన కరుణామూర్తి ప్రకాష్ మణి దాది: తలసాని శ్రీనివాస్ యాదవ్






**సనత్ నగర్, ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
లక్షలాది మంది జీవితాల్లో జ్ఞానదీపాన్ని వెలిగించిన కరుణామూర్తి ప్రకాష్ మణి దాది అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రకాష్ మణి దాది స్మృతి దినం సందర్భంగా వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మకుమారీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి మంజు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతికి రాఖీ కట్టి, స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రకాష్ మణి దాది ప్రపంచ నలుమూలలా శాంతి, ప్రేమ, ఆధ్యాత్మిక కాంతిని పంచారని కొనియాడారు. ఆమె సేవలు, ఆధ్యాత్మిక బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకాష్ మణి దాది స్మృతి దినం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. శిబిరాల్లో సేకరించిన రక్తాన్ని రక్తనిధుల ద్వారా అత్యవసరంగా అవసరమైన వారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గండయ్య, సత్యనారాయణ, రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ డైరీ డైరెక్టర్ జన్మదిన వేడుకలు..

- సంధిల భాస్కర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపి సత్కరించిన పలువురు ప్రముఖులు...
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు.....

**రాజాపేట, ఆగస్టు 25**
మదర్ డైరీ డైరెక్టర్, రాజపేట పాల సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ శాలువాతో సత్కరించి మిఠాయి అందజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ తో పాటు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు జర్నలిస్టులు అధికారులు భాస్కర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.



# మంథని విద్యార్థి యువత 2000వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి కొండేల మారుతి



**మంథని, 25 ఆగస్టు :** మంత్రపురి యశస్సు పతాకంగా మంథని విద్యార్థి యువత సంస్థ 2000వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు.. మంగళవారం మంథనిలోని మంథని విద్యార్థి యువత (ఎంవిఐ) కార్యాలయంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ రీజినల్ విశ్రాంత అధికారి తనుగుల విజయ్ కుమార్ చేతుల మీదుగా " మంథని విద్యార్థి యువత 2000 ప్రోగ్రాం" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ..మంథని ప్రాంత ఘనతను చాటేలా రానున్న నెలలో " మంత్రపురి యశస్సు -విపంచిక" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంథని ప్రాంత ముద్దుబిడ్డలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన సేవాతత్పరుల సమాహారంగా, సందేశాత్మక విశిష్టతతో ఈ వేడుకను రూపకల్పన చేస్తున్నామన్నారు. అతిరథ మహారథుల వేదికగా జరుగనున్న ఈ వేడుకలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన సభలో బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, వొల్లాల అశోక్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: తలసాని శ్రీనివాస్ యాదవ్






**సనత్ నగర్ : ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని సింధీ కాలనీలో ఉన్న వెంకట్రావు పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం కాలనీ వాసులకు మొక్కలను పంపిణీ చేశారు. పార్క్‌ను పరిశీలించిన ఆయన.. అభివృద్ధి పనులపై స్థానికులతో మాట్లాడారు. పార్క్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెరిగితే కాలుష్య నియంత్రణతో పాటు ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండేదని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, రహదారుల వెంట, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు వివరించారు. ఫలితంగా 2021 నాటికి అటవీ విస్తీర్ణం 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులు కాదని, ఆరోగ్యవంతమైన జీవితమని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ సర్కిల్ డీసీ పుష్పలత, ఉద్యానవన శాఖ డీడీ చంద్రశేఖర్, సత్యనారాయణ, ఏఈ చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, అరుణ్ భట్, గణేష్, కోటేశ్వర్ గౌడ్, దీపక్ గుప్త, చంద్ర ప్రకాష్, కాలనీ వాసులు ప్రవీణ్, పత్తిపాక సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సోంపేట మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానము

**శ్రీకాకుళం జిల్లా, 25 ఆగష్టు**
?ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ బి. హరిబాబు పర్యవేక్షణలో రసాయన శాస్త్రంలో పరిశోధనలో పూర్తి చేసిన అధ్యాపకుడు వి.బి.ఆర్. కృష్ణన్ కలకు డాక్టరేట్ లభించింది. "గ్రీన్ సింథటిక్ అప్రోచ్చేస్ టువార్డ్స్ డివర్స్ హెటెరోసైకిలెస్ " అనే అంశంపై ఆయన ఈ పరిశోధన చేశారు. వైవా-వోస్ పరీక్ష విజయవంతంగా ముగియడంతో కళాశాల ప్రిన్సిపాల్ చిన్నజీ వర్మ తోటి అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# మిలాద్-ఉన్-నబీ ఊరేగింపుపై పోలీసుల ప్రత్యేక నిఘా





**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో । ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
మిలాద్-ఉన్-నబీ సందర్భంగా నిర్వహించనున్న ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహించేందుకు కుత్బుల్లాపూర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఏసీపీ ఏ. బాలగంగి రెడ్డి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఊరేగింపు నిర్వాహకులు, ముస్లిం కమ్యూనిటీ పెద్దలతో సమావేశమైన అధికారులు ఊరేగింపు మార్గం, ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తుపై చర్చించారు. అనంతరం ప్రధాన మార్గాల్లో పర్యటించి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు**
ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు డీసీపీ సూచించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



**పోలీసులకు సహకరించాలి**
మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. ఊరేగింపు సందర్భంగా పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలు స్వాధీనం... పోలీస్ అదుపులో నిందితుడు




**పెద్దపల్లి, 25 ఆగస్టు (**
పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలను టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి రూరల్ పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కాసులపల్లి గ్రామానికి చెందిన అడెపు సంపత్ (43)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాసులు నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. కాసులపల్లి గ్రామంలోని హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌లో యూరియా బస్తులను అక్రమంగా డంప్ చేసి నిల్వ ఉంచినట్లు టాస్క్‌ఫోర్స్ బృందానికి సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు దీకొండ రమేష్, లక్ష్మణ్‌రావు, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారితో కలిసి సర్వీస్ సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో 50 కిలోల బరువున్న 600 యూరియా బస్తాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బస్తా విలువ రూ.600 చొప్పున మొత్తం యూరియా విలువ రూ.3.60 లక్షలుగా పోలీసులు తెలిపారు. అనంతరం అదుపులోకి తీసుకున్న సంపత్‌ను, స్వాధీనం చేసుకున్న యూరియా బస్తాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రైన్ బజార్ రాత్రివేళ భారీ చోరీ కేసు ఛేదన: ఇద్దరు మైనర్ల అరెస్ట్

**రూ. 18 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం**



హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)

రైన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన భారీ రాత్రివేళ ఇంటి చోరీ కేసును కమీషనర్ టాస్క్ ఫోర్స్ (చార్మినార్ జోన్) , రైన్ బజార్ పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. ఈకేసులో భాగస్వాములైన ఇద్దరు చట్టానికి చిక్కిన బాలురను మంగళవారం అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 18,00,000/- విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అండె శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.... ఈ నెల 22-న తమ ఇంట్లో రాత్రివేళ గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారు ఆభరణాలు, భారతీయ నగదు మరియు విదేశీ కరెన్సీని దొంగిలించినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను సేకరించిన చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ మరియు రైన్ బజార్ పోలీసులు సోమవారం యాకుత్‌పురాకు చెందిన 16 , 15 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరు గేమింగ్ జోన్లలో డబ్బులు పెట్టి గేమ్‌లు ఆడటానికి అలవాటు పడ్డారు. వ్యక్తిగత ఖర్చులకు, గేమింగ్‌కు డబ్బులు చాలకపోవడంతో దొంగతనాలు చేయాలని పథకం పన్నారు. ఈ క్రమంలో ఈ నెల 21 అర్ధరాత్రి వేళ రైన్ బజార్ పరిధిలోని ఒక ఇంటి గేటుకు బయట తాళం వేసి ఉండటాన్ని గమనించారు. వెంటనే భవనం పైకప్పు (టెర్రస్) పైకి ఎక్కి, మెట్ల మార్గం ద్వారా ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు, భారతీయ మరియు విదేశీ నగదును దొంగిలించారు. చోరీ అనంతరం సొత్తుతో బయటకు వచ్చి, నిందితులలో ఒకరి ఇంట్లో ఆభరణాలు దాచిపెట్టి, తర్వాత కలవాలని ప్లాన్ చేసుకున్నారు. నిందితుల అంగీకార వాంగ్మూలం ఆధారంగా వారి వద్ద నుండి 124.67 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 25,000/- భారతీయ కరెన్సీ, సుమారు రూ. 12,000/- విలువైన విదేశీ కరెన్సీ, 04 మొబైల్ ఫోన్లు మొత్తం సుమారు రూ. 18,00,000 ల విలువ గలసొత్తును స్వాధీనం చేసుకున్నారు ఈ ఆపరేషన్ చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. సైదాబాబు, రైన్ బజార్ ఎస్హెచ్ఓ సి. నేతాజీ, డిఐ ఎండి. నయీముద్దీన్ ల పర్యవేక్షణలో, ఎస్సైలు ఎం. మహేష్, కె. రామారావు, ఎం. మధు మరియు చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్, రైన్ బజార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

# మిలాద్-ఉన్-నబీ శాంతి ర్యాలీ

**- నేడు హైదరాబాద్ పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు**
**- ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి**
**- జాయింట్ సీపీ డి. జోయల్ డేవిస్ విజ్ఞప్తి**

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)

మిలాద్-ఉన్-నబీ (ముహమ్మద్ ప్రవక్త జన్మదినం) సందర్భంగా బుధవారం హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీ దృష్ట్యా నగరంలో విస్తృత ట్రాఫిక్ ఆంక్షలు , మళ్లింపులు విధించినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఫలక్‌నుమా నుండి చార్మినార్ మీదుగా వోల్టా హోటల్ వరకు, యాహియా పాషా దర్గా నుండి వోల్టా హోటల్ వరకు (తిరుగు ప్రయాణం కూడా), మక్కా మసీదు నుండి నాంపల్లి హజ్ హౌస్ వరకు, మక్కా మసీదు నుండి వోల్టా హోటల్ వరకు, పత్తర్‌గట్టి నుండి అలీజా కోట్లా వరకు ప్రధాన ర్యాలీలుజరుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు ప్రజా అవసరాల నిమిత్తం ర్యాలీ సాగే సమయంలో ఫలక్‌నుమా, 2) ఇంజిన్ బౌలి, 3) నాగులచింత ఎక్స్ రోడ్, 4) హిమ్మత్‌పురా జంక్షన్, 5) వోల్గా, 6) హరిబౌలి, 7) పంచమొహల్లా, 8) చార్మినార్, 9) గుల్జార్ హౌస్, 10) పత్తర్‌గట్టి, 11) మదీనా జంక్షన్, 12) ఢిల్లీ గేట్, 13) నయాపూల్, 14) ఎస్.జె. రోటరీ జంక్షన్, 15) దారుల్ షిఫా, 16) పురానీ హవేలీ, 17) మీరాలం మండి, 18) ఏతేబార్ చౌక్, 19) అలీజా కోట్లా, 20) బీబీ బజార్, 21) వోల్టా హోటల్, 22) అఫ్జల్‌గంజ్ టి జంక్షన్, 23) ఉస్మాన్‌గంజ్, 24) ఎంజే మార్కెట్ జంక్షన్, 25) తాజ్ ఐలాండ్, 26) నాంపల్లి టి జంక్షన్, 27) హజ్ హౌస్, 28) ఏఆర్ పెట్రోల్ పంప్ (నాంపల్లి). ట్రాఫిక్‌ను నిలిపివేయడం లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు వాహనదారులు పైన పేర్కొన్న జంక్షన్లు, మార్గాలను త్యాగం చేసి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితులు లేదా ప్రయాణ సాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626ను సంప్రదించవచ్చని తెలిపారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని జాయింట్ సీపీ కోరారు

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.**









సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)

గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాన్ని మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి గత ఏడాది ఏర్పాట్లు, ఎదురైన సమస్యలు, ఈ ఏడాది చేపట్టాల్సిన భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత ఏడాది సైబరాబాద్ పరిధిలో సుమారు 25,000 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఈ ఏడాది కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశం లో పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, హైడ్రా, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, జలమండలి, ఆర్టీసీ, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన తేదీ వంటి వివరాలను నిర్వాహకులు ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండడంతో పాటు, అవసరమైన సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించాలి**

నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన భద్రతా, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, అడ్డంకుల తొలగింపు, బ్యారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, తాగునీరు వంటి ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు, ఇతర ప్రభుత్వ శాఖలకు పూర్తి సహకారం అందించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించాలని సీపీ కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మాట్లాడుతూ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లకు చెందిన అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది సమావేశంలో పాల్గొని గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి, ఆయా మార్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రధానంగా రోడ్లపై గుంతల మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజీ సిల్టింగ్, అవసరమైన చోట జనరేటర్ల ఏర్పాటు, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులను ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. అలాగే, నిర్దేశిత ప్రాంతాల్లో తాత్కాలిక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ -- ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడతామని తెలిపారు. సంబంధిత శాఖలు ముందుగానే తమ ఏర్పాట్లను పూర్తి చేస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఇంద్రేశం, ఇస్నాపూర్‌తో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో గత ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని చెప్పారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు ఉత్సవాల నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఈ ఏడాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గతంలో ఎదురైన సమస్యలు, అవసరమైన ఏర్పాట్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై శాఖల వారీగా సమన్వయం చేసుకుని, సకాలంలో చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖ తరపున చేసే ఏర్పాటును వివరించారు, అలాగే ఉత్సవ కమిటీ వారు చెప్పిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ సీపీ ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన, సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సభ్యులు మహిపాల్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సెక్రటరీ శశిధర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు రామరాజు, రమేష్, భాస్కర్, జీవన్ అదే విధంగా పోలీస్ పాల్గొన్నారు.

# అవినీతిలో పోటీపడుతున్న అధికారులు! - హోటల్స్‌లో సెటిల్‌మెంట్స్‌తోనే భారీగా సంపాదన



తెలంగాణ రాష్ట్రంలో కొందరు అధికారుల అవినీతి అంతూపొంతూ లేకుండా పోతుంది. రెండేళ్లలో ఏసీబీకి చిక్కిన రూ.100 కోట్లకుపైగా ఆస్తులు కూడబెట్టిన వారి సంఖ్య 25 మందికి పైనే ఉంటే రెవెన్యూ, రిజిస్ట్రేషన్, నీటిపారుదల, హెచ్?ఎండీఏ విభాగాల అధికారుల పాత్రే సింహాభాగం. జీతం కన్నా గీతంపైనే యావ చూపుతన్న అధికారులపై ఏసీబీ, విజిలెన్స్ విభాగాలు సమాచారం సేకరించి దాడులు చేస్తున్నా గ్రేటర్ పరిధిలోని కొందరు రెవెన్యూ సిబ్బంది మాత్రం ఇంకా స్టార్ హోటల్స్‌లో సెటిల్‌మెంట్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల రెవెన్యూ, రిజిస్ట్రార్, పోలీసు విభాగాలపై ఏసీబీకి ప్రతిరోజూ పదుల సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

అవినీతి కేసుల్లో అధికారులే ఎక్కువ : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఆస్తులు రోజు రోజుకూ భారీగా పెరుగుతున్నాయి. గత కొన్నేళ్ల రికార్డుల పరిశీలిస్తే 56 మంది అధికారులు ఆదాయానికి మించి కూడబెట్టారు. లంచాలు, బహుమతులు, స్థిరచరాస్తుల రూపంలో సంపాదించిన అవినీతి ఆస్తుల విలువ ప్రస్తుత బహిరంగ మార్కెట్‌లో భారీగా పెరిగిపోయింది. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉండే రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, ట్రాన్స్‌పోర్ట్, పోలీసు, మున్సిపల్, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులే అవినీతి కేసుల్లో ఎక్కువగా పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పని చేసిన ఇంజినీర్ల సంపాదనే పరిస్థితికి అద్దం పడుతోంది. ఇంజినీర్ ఇన్‌చీఫ్ మురళీధర్‌రావు రూ.100 కోట్లు, మరో ఈఎన్సీ భూక్యా హరిరాం రూ.200 కోట్లు, చొప్పదండి ఎస్సారెస్పీ డివిజన్-8 ఈఈ నూనె శ్రీధర్ రూ.150 కోట్లు సంపాదించినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. వీరి నివాసాల సోదాల్లో అత్యంత ఖరీదైన విల్లాలు, ఫ్లాట్లు, అత్యంత ప్రైమ్‌లొకేషన్లలోని ఓపెన్ ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లు సహా విలువైన ఆభరణాలు ఇలా ఒక్కో ఇంజినీర్ వద్ద రూ.200 కోట్లకు తగ్గకుండా అక్రమాస్తులు బయటపడ్డాయి. ఇక రెడ్కో డీఈ ముత్యం వెంకటరము నేతల పేర్లు చెప్పి స్టార్ హోటల్స్‌లో సెటిల్‌మెంట్స్ చేస్తున్న తీరు కూడా ఏసీబీ దృష్టి సారించింది. హైదరాబాద్ జిల్లాలో ఓ మండల తహశీల్దార్ వివాదాస్పద భూములను స్టార్ హోటల్స్‌లో సెటిల్ చేస్తున్న తీరుపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. భూముల ధరలు గజానికి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉండటం, టీఎస్?ఎల్?ఆర్? రికార్డును అనుసరించకుండా చేస్తున్న క్రమబద్ధీకరణపై విజిలెన్స్ దృష్టిపెట్టింది. సీఎంవోకు ఫిర్యాదు : అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఇష్టానుసారం మ్యూటేషన్లు, ఎన్?ఓసీలు ఇచ్చేస్తున్నారు. న్యాయస్థానాల్లో ఉన్న భూములణ రూ. 400 కోట్లు, డీఎస్పీసంకిరెడ్డి భీమారెడ్డి వద్ద రూ.300 కోట్లు, ల్యాండ్స్ అండ్ సర్వే డీడీ సుంకరి నరహరి రావు రూ.150 కోట్లు, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ రూ.200 కోట్లు ఏసీబీ విచారణలో వెలుగు చూశాయి. జిల్లా రిజిస్ట్రార్ కనకరాజు రూ.130 కోట్లు, మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ రాధాకృష్ణ రూ.160 కోట్లు సంపాధించినట్లు అవినీతి నిరోధక శాఖ విచారణలో తేలింది.

స్టార్ హోటల్స్‌లో సెటిల్‌మెంట్స్ : ఇలా ఏసీబీ దాడుల్లో వందల కోట్ల ఆస్తులతో అధికారులు చిక్కుతున్నా ఇంకా కొందరు రెవెన్యూ, మున్సిపల్ అధికారుల తీరులో మార్పురావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా సాగుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లో రెవెన్యూ అధికారులపై ఏసీబీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై ఏసీబీ, విజిలెన్స్ విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాయి. కొందరు రెవెన్యూ అధికారులైతే ఉన్నతాధికారులు, ఉన్నతస్థాయి నేతల పేర్లు చెప్పి స్టార్ హోటల్స్‌లో సెటిల్‌మెంట్స్ చేస్తున్న తీరు కూడా ఏసీబీ దృష్టి సారించింది. హైదరాబాద్ జిల్లాలో ఓ మండల తహశీల్దార్ వివాదాస్పద భూములను స్టార్ హోటల్స్‌లో సెటిల్ చేస్తున్న తీరుపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. భూముల ధరలు గజానికి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉండటం, టీఎస్?ఎల్?ఆర్? రికార్డును అనుసరించకుండా చేస్తున్న క్రమబద్ధీకరణపై విజిలెన్స్ దృష్టిపెట్టింది. సీఎంవోకు ఫిర్యాదు : అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఇష్టానుసారం మ్యూటేషన్లు, ఎన్?ఓసీలు ఇచ్చేస్తున్నారు. న్యాయస్థానాల్లో ఉన్న భూములు కూడా క్లియర్ చేస్తున్న తీరుపై సీఎంవోకు ఫిర్యాదు అందింది. ఏసీబీ, విజిలెన్స్ విభాగాలు దాడులు చేస్తున్నా కొందరు అధికారుల వైఖరిలో మార్పురావడం లేదు.

## లోవోల్టేజీ సమస్యపై విద్యుత్ ఏఈకి వినతి



**చేగుంట ఆగస్టు 25**

చేగుంట పట్టణంలోని 14వ వార్డు, 12వ వార్డులలో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. లోవోల్టేజీ కారణంగా విలువైన విద్యుత్ పరికరాలు పాడవుతున్నాయని, ఇళ్లలోని బోరు మోటార్లు నడవడం లేదని తెలిపారు.అంతేకాకుండా కరెంటు స్తంభాలపై వైర్లు లూజుగా ఉండటం, స్తంభానికి స్తంభానికి దూరం ఎక్కువగా ఉండటంతో వైర్లు ఒకదానికొకటి అల్లుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు.14వ వార్డు సుఖేందర్, 12వ వార్డు ఉదయ్ రాజు, తుమ్మ యాదగిరి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## రాణి--శివ వివాహానికి జడ్జి ప్రభాకర్‌కు ఆహ్వానం

- సీఎం సమావేశంలో ఉన్నందున స్వయంగా రాలేకపోతున్నా.. తప్పక
- వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జడ్జి ప్రభాకర్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన పులిమామిడి శ్రీశైలం గౌడ్

**( స్పెషల్ కరస్పాండెంట్) హైదరాబాద్,ఆగస్టు,25,**



షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి--శివల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ నాంపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి గుబ్బ ప్రభాకర్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తరపున మాజీ కౌన్సిలర్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ జడ్జి ప్రభాకర్‌ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్జి ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ముఖ్యమంత్రి సమావేశం నిమిత్తం సెక్రటేరియట్‌లో ఉన్నందున తాను స్వయంగా వచ్చి ఆహ్వానించలేకపోతున్నా నని, తన కార్యకర్త పులిమామిడి శ్రీశైలం గౌడ్ ద్వారా వివాహ పత్రిక పంపిస్తున్నానని తెలిపారు. రాణి--శివల వివాహానికి తప్పక హాజరై వధూవరులను ఆశీర్వదించాలని జడ్జి ప్రభాకర్‌ను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కోరారు.వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో సామాజికవేత్త, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు జడ్జి గుబ్బ ప్రభాకర్‌కు సమీప మిత్రుడిగా, శ్రేయోభిలాషిగా వ్యవహరిస్తున్న డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ఆత్మీయతను చాటుకున్నారు.వివాహ వేడుకకు ఆహ్వానం అందుకున్న జడ్జి ప్రభాకర్ సానుకూలంగా స్పందించి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సతీష్‌కు ఘన సన్మానం




**చేగుంట, ఆగస్టు 25**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సంద్రుగు సతీష్‌ను చేగుంట ప్రెస్ మీడియా ప్రతినిధులుమర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంద్రుగు సతీష్‌కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలని మీడియా ప్రతినిధులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేగుంటకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు స్టాలిన్ నరసింహులు , సోమ ప్రవీణ్, నాగార్జున, రవీ, చౌదరి శ్రీను, మహేష్, వార్డు మెంబర్ సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే ధర్నాను విజయవంతం చేయండి: టి ఈ జె ఎ సి



**చేగుంట ఆగస్టు 25**

చేగుంట ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మొండి వైఖరిని అవలంభిస్తోందని టీ ఈ జె ఏ సి నాయకులు ఆరోపించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, పెండింగ్ లో ఉన్న పీఆర్సీని, 6 డీఏలను వెంటనే ప్రకటించాలని, ఈహెచ్ఎస్ లో ఉన్న లోపాలను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న జిల్లా కేంద్రంలో టీ ఈ జె ఏ సి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమానికి మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేగుంట ఎమ్మార్వో బాలలక్ష్మి, ఎంపీడీఓ సిబ్బంది విజయ్, టీఆర్టీఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్, యూటీఎఫ్ అధ్యక్షులు బాల పోచయ్య, ఎస్టీయూ అధ్యక్షులు పెంటా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల పేరుతో నాటకం..

# అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు?

**● గాజులరామారం సర్కిల్ 57లో రెసిడెన్షియల్ అనుమతుల ముసుగులో కమర్షియల్ నిర్మాణం.. అక్రమ సెల్లార్‌పై అధికారుల వెనుకడుగు?**








**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు గాజులరామారం సర్కిల్-57 పరిధిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. చిత్తారమ్మ ఆలయం ఎదురుగా రెసిడెన్షియల్ అనుమతుల పేరుతో అక్రమ సెల్లార్‌తో పాటు కమర్షియల్ భవనం నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణం కళ్లముందే సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారనేది స్థానికులకు అంతుపట్టడం లేదు.

**నోటీసులు జారీ చేయడానికేనా అధికారులు?**

అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడమే అధికారుల పని అయిపోయిందా? నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తిస్తే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నోటీసుల తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగితే అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? చర్యలు తీసుకోవాల్సిన సమయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రెసిడెన్షియల్ అనుమతులు.. కమర్షియల్ నిర్మాణం?**

రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని వాస్తవంగా కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారా? అక్రమ సెల్లార్ నిర్మాణానికి ఎవరి అనుమతి ఉంది? భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత విభాగాలు ఎందుకు స్పందించడం లేదు? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణదారులకు అధికారుల అండదండలా?**

టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిపోయి నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం వెనుక అసలు కారణమేంటి? అధికారుల నిర్లక్ష్యమా.. లేక మరేదైనా ఒత్తిడా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**"నోట్ల కట్టల" ఆరోపణలపై అధికారులు సమాధానం చెప్పాలి**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అధికారులు వెనకడుగు వేయడం వెనుక "నోట్ల కట్టల" వ్యవహారం ఉందా? అనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు ఉన్నాయనే విషయం స్పష్టంగా తెలియాల్సి ఉంది. సంబంధిత అధికారులు దీనిపై పారదర్శకంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అక్రమ నిర్మాణాలపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, అనుమతులు--నిర్మాణ వాస్తవ పరిస్థితులను అధికారులు బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నిర్మాణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ముడుపులిస్తే పనులు చకచకా..

# లేకుంటే పనులు నిలిపివేత?

**● గాజులరామారం సర్కిల్-57లో అక్రమ షెడ్ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఆరోపణలు**



గాజులరామారం సర్కిల్ 57 టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు అందకపోతే ఇలా.?



గాజుల రామారాం సర్కిల్ 57 టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు అందుతే ఇలా.?




**కుత్బుల్లాపూర్: ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**

మహాదేవపురం ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణం జరు గుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తీవ్ర ంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే నిర్మాణదారులకు అం డగా నిలుస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి."ముడుపులు ఇస్తే పనులు చకచకా.. లేకుంటే పనులు నిలిపివేత" అన్న ఆరోపణలు గాజుల రామారం సర్కిల్-57 టౌన్ ప్లానింగ్ విభాగంపై వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? అక్రమ షెడ్ నిర్మాణంపై ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యలేంటి? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే వెంటనే పనులు నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తు తున్నాయి. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు కళ్లుమూసుకుని ఉన్నారా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానిం గ్ విభాగమే వాటికి రక్షణగా నిలుస్తుందనే ఆరోపణలు నిజమైతే అది జీహెచ్ఎంసీ ఆదాయానికి నష్టం కలిగించడంతో పాటు ప్రజల్లో అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది.మహాదేవపురంలోని అక్రమ షెడ్ నిర్మాణంపై ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటిస్తున్నా రా? ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టాలి

**- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్**







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. ఐటీసీ వద్ద జరుగుతున్న ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధి పనులను, ఐటీసీ నుంచి ఐకియా వైపు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను పోలీస్ కమిషనర్ రమేష్ ఎడిసిపీ, ఎసీపీ, ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించారు. రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొతగూడ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించి, వాహనాల రాకపోకలను సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా రహదారిని ఎఫ్ఓబీ వినియోగించకుండా నేరుగా దాటుతున్న పాదచారులతో సీపీ మాట్లాడి, వారి భద్రత దృష్ట్యా తప్పనిసరిగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (ఎఫ్ఓబి )ను వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ నమూనాలను నిరంతరం విశ్లేషిస్తూ, పరిసర ప్రాంతాల్లోని ×ు కంపెనీల ఉద్యోగులు, ప్రయాణికుల నుంచి అవసరమైన సమాచారం మరియు అభిప్రాయాలను సేకరించి, వాటి ఆధారంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా చేప ట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని సూచించారు. వాల్క్ ఇన్ ఇంటర్వ్యూ కోసం వచ్చిన అభ్యర్థులతో మాట్లాడి, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యాంపస్‌లోకి అనుమతించేలా సెక్యూరిటీ ఇన్‌చార్జికి తగిన సూచనలు చేశారు. కొత్తగూడ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించిన అనంతరం, ట్రాఫిక్ రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా సెంట్రల్ మీడియన్ వద్ద రైలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయమై సంబంధిత సీఎంసీ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు , పాదచారుల సురక్షిత రాకపోకలకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని సీపీ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



**మంథని, 25 ఆగస్టు** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ తన సొంత ఖర్చులతో ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు అవసరమైన సామాగ్రిని అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ తమను సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపడుతున్న మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, చదువుపై దృష్టి పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మంత్రి ప్రోత్సాహంతో గుంజపడుగు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సంధ్య బానేష్ తెలిపారు. గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోర్కల్ గ్రామంలో యువతకు కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమం.



**కరీంనగర్ జిల్లా, 25 ఆగష్టు :**
వీణవంక మండలంలోని, కోర్కల్ గ్రామంలో తేదీ ఆగస్టు 25న జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటి మరియు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి సైక్లింగ్ చేస్తూ, సామాజిక బాధ్యతపై గ్రామ యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – గ్రామంలో గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం లో ప్రజలు పోలీసులకు సహకరించాలి. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, లింకులను నమ్మవద్దు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు చూడాలి.బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలను ప్రోత్సహించవద్దు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మాదక ద్రవ్యాలు, నిషేధిత ఔషధాల విక్రయం

**- డ్రగ్ సరఫరాదారుడు, వినియోగదారుడు అరెస్ట్**
**- రూ. 4,80,300 విలువైన మందులు, దగ్గు సిరప్‌లు స్వాధీనం**







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
వైద్యుల ధ్రువీకరణ (ప్రిస్క్రిప్షన్) లేకుండా అక్రమంగా సంపాదన కోసం మత్తునిచ్చే ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు , దగ్గు సిరప్‌లను విక్రయిస్తున్న సరఫరాదారుడితో పాటు కొనుగోలు చేస్తున్న వినియోగదారుడిని కమీషనర్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ జోన్) పోలీసులు, ఎస్ఆర్ నగర్ పోలీసులతో కలిసి మంగళవారం అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి రూ. 4,80,300 విలువైన భారీ మందుల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాద్ సిటీ కమీషనర్ టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.... యూసుఫ్‌గూడ ప్రాంతానికి చెందిన పఠాన్ సలీమ్ (28)సన త్‌నగర్‌లోని వినాయక కన్‌స్ట్రక్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న “స్మార్ట్ ఛాయిస్ హెల్త్ ఫార్మసీ” లో తన అన్న పఠాన్ షరీఫ్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అన్న లేని సమయంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టెర్మిన్ ఇంజెక్షన్లు, టాపెంటాడోల్ 100 ఎంజి టాబ్లెట్లు, దగ్గు సిరప్‌లను అధిక ధరలకు విక్రయించే వాడు. అక్రమంగా డబ్బులు సంపాదించడానికి తన అన్న ఫార్మసీ రబ్బర్ స్టాంపులను ఉపయోగించి వీటిని బ్లాక్ మార్కెట్లో విక్రయించడానికి పథకం పన్నాడు. ఇందుకు గాను అదే భవనంలో ఒక గదిని అద్దెకు తీసుకుని నిల్వలు ఉంచాడు. తరచుగా తన వద్ద నుండి మత్తు కోసం వీటిని కొనుగోలు చేసే ప్రశాంత్ రెడ్డి సాయంతో విక్రయాలు సాగించేవాడు.ఎప్పటిలాగే ప్రశాంత్ రెడ్డి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనుగోలు చేయడానికి సలీమ్ వద్దకు రాగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న గోల్కొండ టాస్క్ ఫోర్స్ మరియు ఎస్ఆర్ నగర్ పోలీసులు మెరుపు దాడి చేసి ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి టెర్మిన్ ఇంజెక్షన్లు: 12 సీసాలు,టాపె ంటాడోల్ 100 ఎంజీ మాత్రలు: 10,000 (100 బాక్సులు), సెన్‌కాఫ్ దగ్గు సిరప్: 450 సీసాలు (100 ఎంఎల్), ఆల్‌కాఫ్ డిఎక్స్ దగ్గు సిరప్: 06 సీసాలు (100 ఎంఎల్),వన్‌ప్లస్ నార్డ్ 5 మొబైల్ ఫోన్ మొత్తం రూ. 4,80,300 ల విలువ గల సొత్తు ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను , స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం ఖైరతా బాద్ జోన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు.ఈ ఆపరేషన్ గోల్కొ ండ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం. మహేష్ పర్యవేక్షణలో, ఎస్సై కె. వెంకటరమణ మరియు గోల్కొండ టాస్క్ ఫోర్స్, ఎస్ఆ ర్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.

## ఆకస్మికదాడిలో పేకరాయుల అరెస్టు, ఏడు వాహనాల సీజ్.




**వీణవంక, 25 ఆగష్టు** మండలంలోని కనపర్తి గ్రామ శివారులో తేదీ ఆగస్టు 24న సాయంత్రం అందాజా సుమారు 7:00 గంటల సమయంలో కనపర్తి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో వెంటనే వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ మోహన్, కొమురయ్య, కానిస్టేబుల్స్ రవి, కోమల్,ఆంజనేయులు సిబ్బందితో కలిసి సదరు ప్రదేశానికి వెళ్లి ఆకస్మికంగా దాడి చేయగా, మొత్తం 10 మంది ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, మిగిలిన 8 మంది పోలీసులను గమనించి అక్కడి నుండి పరారయ్యారు. సంఘటనా స్థలంలో ఉన్న 7 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడమైనది. అలాగే పట్టుబడిన వారి వద్ద నుండి రూ.7,500/- నగదు మరియు 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడమైనది. అని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని పరిశీలించిన జాయింట్ సీపీ






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్)**
కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్‌వే ట్రాఫిక్ విధానంలో వాహనాల రాకపోకలను హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ మంగళవారం నేరుగా పరిశీలించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 మరియు కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రాఫిక్–×× డీసీపీ కాజల్ సింగ్, జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కె. హరి ప్రసాద్ లతో కలిసి జాయింట్ సీపీ కీలక జంక్షన్లలో వాహనాల పురోగ తిని, నూతన ట్రాఫిక్ విధానం వల్ల కలిగిన మార్పులను క్షుణ్ణం గా సమీక్షించారు. వర్షాల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ స్తంభిం చకుండా, వాహనాల రాకపోకలకు ఎలాంటి అవరోధం కలగకు ండా చూడాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడిన జాయింట్ సీపీ.. వర్ష ప్రభావం ఉన్నప్పటికీ సున్నితమైన ప్రదేశాల్లో నిరంతరం నిఘా ఉంచి, ట్రాఫిక్ సీరియల్ ఫ్లో సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వాహనాల రద్దీని తగ్గించడానికి, కాలినడకన వెళ్లే ప్రయాణికుల భద్రతను పెంపొందించడానికి మరియు నిరంతర వాహన రాకపోకలను సుగమం చేయడానికి ఈ వన్‌వే విధానాన్ని రూపొందించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వర్షాల వేళ ప్రయాణికులు హెచ్చరికలతో వాహనాలు నడపాలని, నూతన ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ కోరారు.

## ఆర్టీసీ బస్టాండులో సీసీ బెడ్ పనులు ప్రారంభం

**- ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా షామియానా ఏర్పాటు**



**పెబ్బేరు, ఆగస్టు 25**
మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో నూతన సీసీ బెడ్ నిర్మాణ పనులు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా బస్టాండ్ ఆవరణం గుంతలమయంగా మారి వర్షం కురిస్తే బురదమయంగా తయారవుతుండటంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ. 39 లక్షల వ్యయంతో సీసీ బెడ్ మంజూరు చేయించి పనులను ప్రారంభించారు.ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ముందుచూపుతో బస్టాండ్ బయట షామియానా ఏర్పాటు చేసి తాత్కాలికంగా అక్కడి నుంచే బస్సుల రాకపోకలు సాగేలా ఏర్పాట్లు చేశారు.పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి బస్టాండ్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రయా ణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు తెలిపారు. అధికారులు తీసుకున్న ఈ చర్యలపై ప్రయాణికులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com